

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోం : కలెక్టర్ వినయ్ కృష్ణరెడ్డి


4




# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం । 31 । అక్టోబరు । 2025 పేజీలు 5

# 950 ఎకరాల్లో వరి నష్టం

కమ్మర్‌పల్లి మండలవ్యాప్తంగా సుమారు 350 మంది రైతులకు చెందిన 950 ఎకరాల్లో వరి పంట నష్టపోయింది.అలాగే కోసిన ధాన్యం విషయంలో 200 మంది రైతులకు గాను 1500 క్వింటాళ్లు తడిసినట్టు గుర్తించారు.

కమ్మర్ పల్లి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి).

3

# వైభవం.. ఎదుర్కోలు సంబరం

3





## కుట్టుమిషన్ నేర్చుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ

ఎల్లారెడ్డి, అక్టోబర్– 30(ప్రజా జ్యోతి)
జలజీవన్ మహిళ సాధికారత సంస్థ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామంలోని మహిళలకు ఒక నెల రోజులు కుట్టు మిషన్ నేర్పడనికి ఒక్క ట్రైనర్ పెట్టి ఉచిత కుట్టుమిషన్ నేర్పిన వారికి పంచాయతీ కార్యదర్శి వెంకటపతి రాజు సర్టిఫికెట్ అందజేశారు.. ఉచితంగా నేర్పించడం వలన నేర్చుకొని బట్టలు కుట్టుకుంటా చేదోడువాదోడుగా కుటుంబంకు కొంచం అండగా నిలువ వచ్చును అని చెప్పారు. జలజీవన్ మహిళసాధికారత సంస్థ డిస్టిక్ కో ఆర్డినేటర్ అంజమ్మ మాట్లాడుతూ విలకు నెల రోజులు ఉచిత కుట్టుమిషిన్ నేర్పించినము నేర్చుకునుడు అయిపోయింది అయితే వీరికి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇది సర్టిఫికెట్ చాలా విలువైనది వీరికి గుర్తింపుగా 25 మందికి సర్టిఫికెట్ ఈస్తూన్నాము ఈ గ్రామంలో ట్రైనర్ వరాలక్ష్మి గారితో కుట్టుమిషన్ నేర్పించినము ఇంకా ముందు ముందు చాలా మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్ నేర్పి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామన్నారు.కావున మహిళలు ఇంకా నేర్చుకోవాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటపతి రాజ్,జలజీవన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ అంజమ్మ,కరోబర్ కృష్ణమూర్తి, ట్రైనర్ వరాలక్ష్మి, నేర్చుకున్న సభ్యులు పోచవ్వ,హారిక ,బబ్బి,మహేశ్వరీ అఖిల తదితర మహిళలు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితునికి 6 నెలల జైలు

### – అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 30. (ప్రజాజ్యోతి)
ఫిర్యాదుదారుడు సిద్ధగారి పర్వయ్య, తండ్రి: వెంకయ్య, మాల్తుమ్మెద గ్రామం.తన వ్యవసాయ భూమి అమ్మి, అందిన మొత్తంలో నుంచి 1,40,000 రూపాయలు తన ఇంట్లోని బీరువాలో ఉంచాడు. తన అత్తగారు అనారోగ్యంతో ఉన్న కారణంగా, కుటుంబ సభ్యులతో కలిసి 22.09.2020 నాడు ఇంటికి తాళం వేసి అత్తగారింటికి వెళ్లి, 24.09.2020 న తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి, బీరువా తెరచి అందులో ఉన్న డబ్బును గుర్తు తెలియని దొంగలు దొంగతనం చేసినట్లు గుర్తించారు. ఇట్టి దొంగతనంపై తేది 25.09.2020 నాడు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పరిశోధనలో భాగంగా కాలనీవాసులను విచారించినప్పటికీ ఎలాంటి ఆధారాలు లభించలేదు. అనంతరం చుట్టుపక్కల ప్రాంతంలోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా లభించిన ఆధారాల ప్రకారం, ఫిర్యాదుదారుని ఇంటి ప్రక్కన నివసించే పాత నేరస్తుని అయిన పట్నం సాయిలు తండ్రి. పోచయ్యపై అనుమానం వచ్చి విచారించగా, ఆయన నేరానికి సంబంధించిన విషయాలు వెల్లడించడంతో నిందితునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది.ఇట్టి విషయములో నేరస్తునిపై కోర్టులో అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాధారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని ఎల్లారెడ్డి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యం.సుష్మ నిందితునికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.పోలీస్ తరపున వాదన వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. రామకృష్ణ, ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి నాగిరెడ్డిపేట్ ఎస్‌హెచ్‌ఓ యం. రాజయ్య, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. రాజశేఖర్, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ. భార్గవ్ గౌడ్, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడీఓ యన్. వినోద్ కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# షబ్బీర్ అలీకి మంత్రి పదవి ఇవ్వాలి

### – కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాలి

### – టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 30. (ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కి మంత్రి పదవిని ఇచ్చి కామారెడ్డి జిల్లా అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కామారెడ్డి అభివృద్ధి కోసం పాటుపడ్డ వ్యక్తి షబ్బీర్ అలీ అని 15 సంవత్సరాల నుండి కామారెడ్డి అభివృద్ధికి లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని కనీసం విద్యార్థుల కోసం ఉన్నత విద్యాసంస్థలు లేనటువంటి జిల్లాగా కామారెడ్డి నిలిచిపోయిందని,అభివృద్ధి పనులకు నిధులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వడం ద్వారానే కామారెడ్డి అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం గుర్తించాలని,మంత్రి పదవి వచ్చే విధంగా ముఖ్యమంత్రి కృషి చేయాలని అన్నారు.



# రైతన్నను ప్రభుత్వం ఆదుకోవాలి

### – రైతు పండించిన పంటకు దక్కని ప్రతిఫలం

### – ప్రకృతి సైతం కన్నెర్ర చేయడంతో విలవిలలాడుతున్న రైతు

భిక్కనూరు అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ యూత్ అధ్యక్షుడు బోండ్ల సునీల్ మాట్లాడుతూ... గ్రామాలలో తుఫాను కారణంగా గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతన్న అతలాకుతలమవుతున్నాడు. పండించిన పంటను ఆరబెట్టుకోవడానికి సరైన కల్లాలు లేకపోవడంతో,రోడ్ల పైన పంటను ఆరబెడుతున్న రైతన్నకు పంటను కాపాడుకోవడం కత్తి మీద సామయింది అన్నాడు. సకాలంలో వ్యవసాయ సహకార సంఘాల ద్వారా వరి కొనుగోలు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరాడు. రైతుల పట్ల వివక్షను చూపించి వారి పంటకు తగిన న్యాయాన్ని చేకూర్చకపోతే, రైతు సంఘాల ద్వారా పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హెచ్చరించాడు.




## ఐక్యతను చాటేందుకే రన్

భిక్కనూరు అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండల కేంద్రంలో శుక్రవారంసర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని టూ కే రన్ నిర్వహించడం జరుగుతుందని, ఎస్ ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని భిక్కనూరు మండలంలోని చర్చి కేంద్రం నుంచి ప్రారంభమై పోలీస్ స్టేషన్ వరకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఎస్సై ఆంజనేయులు కోరారు

## మార్కెట్ నిర్మాణానికి వెయ్యి గజాలు మంజూరు

ఎల్లారెడ్డి, అక్టోబర్–30 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి నియోజకవర్గ మత్స్యకారుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యెల్లారెడ్డి మండల కేంద్రంలో 1000 గజాల స్థలాన్ని మత్స్య మార్కెట్ నిర్మాణానికి మంజూరు చేసిందని ఎమ్మెల్యే క్యాంపు సిబ్బంది తెలిపారు. మత్స్యకారుల సంఘ ప్రతినిధులు ఇటీవల ఎమ్మెల్యే మదన్ మోహన్ ను కలిసి యెల్లారెడ్డి, సదాశివనగర్, లింగంపేట్, గంధారి మండల కేంద్రాల్లో మత్స్య మార్కెట్లు చేపల నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ఈ పేద మత్స్యకార కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం ఈ కేంద్రాలు కీలకమని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత శాఖలకు ప్రతిపాదనలు పంపించి, ప్రభుత్వ స్థాయిలో నిరంతర అనుసరణ చేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి కృషితోయెల్లారెడ్డి మండల మత్స్య మార్కెట్ ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించింది. సదాశివనగర్ మండల మత్స్య మార్కెట్ నిర్మాణానికి స్థలం మంజూరు అయి, పనులు వేగంగా సాగుతున్నాయి. లింగంపేట్ మండలానికి స్థల మంజూరు పూర్తయింది గాంధారి మండలానికి సంబంధించి ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయన్నారు. మత్స్యకారుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి, గ్రామీణ ఆర్థికాభివృద్ధి పట్ల ఎమ్మెల్యే మదన్ మోహన్ నిబద్ధతను ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ప్రతి వృత్తి వర్గం అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకుని గ్రామాల నుండి రాష్ట్ర స్థాయి అధికారులతో చురుకుగా సమన్వయం చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామాన్నారు.



REV/E2/ATGL/0013/2024-REVENUE DEPARTMENT

GOVERNMENT OF TELANGANA

LrNo:E2/6140/2024 Dt: 23-10-2025

From
Sri.AshishSangwan, IAS
Collector & Dist. Magistrate,
Kamareddy.

To
The Hon'ble MLA,
Yellareddy AC, Kamareddy Dist.

Sir,

Sub:- Alienation - Kamareddy District - Yellareddy Assembly Constituency - Representation filed by Sri.K.Madan Mohan Rao, Hon'ble MLA, Yellareddy - Request for allotment of 1000 Sq.yrds of Govt. land for Fish Markets & Fish Stock Yards - Land identified - Reg.

Ref:-1.Representation filed by Sri. Sri.K.Madan Mohan Rao, Hon'ble MLA, YellareddyLr.No. Nil, dt: 04.11.2024.
2.Dist. Fisheries Officer, Kmr Lr.No.456/C/2024 Dt:25.11.2024.
3.Collr.KMR Lr.No.E2/6140/2024 Dt.05.12.2024.
4.RDO, Yellareddy, Lr.No. C/2504/2024 Dt.01.10.2024.

Kind attention is invited to the reference 1st cited, wherein it was represented for allotment of 1000 Sq.yrds of Govt. land for establishment of Fish Markets& Fish Stock Yards in each Mandal Headquaters of Yellareddy Assembly Constituency. On receipt of the reference, the matter has been referred to the Dist. Fisheries Officer, Kamareddy to examine the matter & send report.

Accordingly the Dist. Fisheries Officer, Kamareddy vide ref. 2nd cited has reported that already two fish markets has been sanctioned in Yellareddy & Sadashivanagar mandals and other two mandals viz. Lingampet & Gandhari are potentional & rest are non potential mandals as shown below in the table and further informed that he has sent the proposals to the Director of Fisheries, Hyderabad seeking sanction in respect of Lingampet & Gandhari mandals.

| Sl. No. | Assembly Constituency | Mandal | Potential / Non potential | Status |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Yellareddy AC | Yellareddy | Potential | Sanctioned & established |
| 2 | | Sadashivanagar | Potential | Sanctioned & work under progress |
| 3 | | Lingampet | Potential | Proposals sent to Director of Fisheries, Hyderabad seeking sanction. Orders awaited. |
| 4 | | Gandhari | Potential | |
| 5 | | Nagireddypet | Non potential | Nil |
| 6 | | Ramareddy | Non potential | Nil |
| 7 | | Tadwai | Non potential | Nil |
| 8 | | Rajampet | Non potential | Nil |

Basing on the report of the Dist. Fisheries Officer, Kamareddy, the RDO, Yellareddy has been requested to identify @ 1000 sq. yards of suitable Govt. land in Lingampet & Gandhari mandals headquarters with nil encumbrance for establishment of Fish Markets & Fish Stock Yards in consultation with the Dist. Fisheries Officer, Kamareddy and the land so identify shall not have been proposed for any other project / department. Likewise the Dist. Fisheries Officer, Kamareddy has been requested to send the requisition in the prescribed formats as per G.O.Ms

# 950 ఎకరాల్లో వరి నష్టం






**కమ్మర్ పల్లి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి).**

కమ్మర్‌పల్లి మండలాన్ని వరుణుడి ఆగ్రహం వణికించింది.నిన్న రాత్రి మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షం రైతుల అంచనాలను తారుమారు చేసింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలాలు నీటమునిగి పంట నేలకొరిగింది.వడ్లు కోసి ఆరబోస్తున్న రైతుల ధాన్యం తడిసింది. పొలాల్లో నీరు నిల్వ ఉండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గురువారం వ్యవసాయ శాఖ అధికారి కావ్య క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.మండలవ్యాప్తంగా సుమారు 350 మంది రైతులకు చెందిన 950 ఎకరాల్లో వరి పంట నష్టపోయింది.అలాగే కోసిన ధాన్యం విషయంలో 200 మంది రైతులకు గాను 1500 క్వింటాళ్లు తడిసినట్టు గుర్తించమని తెలిపారు.ఇంకా పలు గ్రామాల్లో పంట నష్టం వివరాలు సేకరణలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.వరుణుడి బీభత్సంతో మోకాళ్ల నీటిలో మునిగిన పొలాలు,తడిసిన వడ్లు,రైతుల గుండెల్లో మంట రేపుతున్నాయి. అధికారులు పంట నష్టాన్ని నమోదు చేసి,ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. నివాళులు



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 30 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంజారా సోదరులతో కలిసి తపస్వి రామారావు మహారాజ్ 5వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ ధర్పల్లి మండల కేంద్రంలో రామారావు విగ్రహానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. బంజారా సోదరులందరికీ తపస్వి రామారావు మహారాజ్ ఆశీస్సులు, జగదాంబ మాత కరుణ ఎల్లవేళలా లభించాలని ఆకాంక్షించారు. బంజారాల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. భూములు, ఇండ్లు, రిజర్వేషన్లు అన్నీ కాంగ్రెస్ హయాంలోనే లభించాయని, బంజారాల అభివృద్ధి కాంగ్రెస్ చేతనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. త్వరలో మంత్రి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా బంజారా భవనానికి శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఎస్ టి హాస్టల్ భవనం మంజూరు చేయించామని త్వరలో శంకుస్థాపన చేసి భవనం నిర్మిస్తామని అన్నారు.
మూడు మండలాల్లో బంజారా భవనాల నిర్మాణం త్వరలో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ధర్పల్లి మండల కేంద్రంలో బంజారా సోదరులు కోరిన కళ్యాణ మండపం నిర్మాణానికి అవసరమైన చర్యలు తక్షణమే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల నర్సయ్య, సురేందర్ గౌడ్, మనోహర్ రెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బాబు రామ్ నాయక్, మంగిత్య నాయక్, లౌడియ శ్రీనివాస్, రవి, లాల్ సింగ్, అలాగే వివిధ గ్రామాల బంజారా సోదరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుండ పోత .. రైతుకు గుండె కోత ..

### రైతును నిండా ముంచిన మొంథా తుఫాన్ ..

### ఆరుగాలం పండించిన పంట వర్షార్పణం



జక్రాన్ పల్లి , అక్టోబర్ 30 ప్రజా జ్యోతి జక్రాన్ పల్లి మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అన్ని గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట తడిసిపోవడంతో ఆందోళన చెందుతున్నారు . కల్లాలు , రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్ద వుతున్నాయి కొన్నిచోట్ల ఆరబెట్టిన కొనుగోలుకు సిద్ధంగా ఉన్న ధాన్యం భారీ వర్షాలకు తడిసి మొలకలు వస్తున్నాయి . వర్షంలో కొట్టుకుపోతున్నాయి. చేతికి వచ్చిన పంటను కోయలేక బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్నారు. ఆలస్యంగా వరి కోత చేస్తే చేతికి ధాన్యం రావడం కంటే గింజ ఎక్కువగా రాలిపోయే ప్రమాదం ఏర్పడుతుందని భయం రైతుల్లో ఉంది. తడిసిన ధాన్యం కళ్ల ముందు ఉండడంతో రైతు కంట నీరు ఆగలేదు తూకాలు ప్రారంభం కాకముందే తుఫాన్ దాటికి ధాన్యమంతా వర్షార్పణమయింది. మొంథా తుఫాన్ నిండా ముంచింది భారీ వర్షాలు పడడంతో పంట దిగుబడులు తగ్గి పంటకు పెట్టిన పెట్టుబడులు మీద పడుతున్నాయని దిగులు చెందుతున్నారు. ఈ తుఫానులో పంట నష్టపోయిన , కేంద్రాల్లో, రోడ్లపై ధాన్యం తడిసిన , కొట్టుకపోయిన, ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## 6న కరపత్రం ఆవిష్కరణ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 30 (ప్రజా జ్యోతి)
డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 6న జరిగే ఐ పి ఆర్ అంతర్జాల కార్యశాల కరపత్రం ను తెయు విసి ఆచార్య టి. యాదగిరిరావు గురువారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు మరియు పరిశోధక విద్యార్థులు 'మేధో సంపత్తి హక్కులు, పేటెంట్' పై జరిగే ఈ కార్యశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యశాలకు రాజీవ్ గాంధీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ మేనేజ్మెంట్ కు చెందిన అసిస్టెంట్ కంట్రోలర్ డాక్టర్ భరత్ సూర్యవంశీ కీలకోపన్యాసం ఇస్తారన్నారు.కార్యాశాల నిర్వాహకులు వృక్షశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ అహ్మద్ అబ్దుల్ హలీం ఖాన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు.వర్తమాన సమాజంలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ పెటెంట్స్ అండ్ డిజైన్ ఫిల్లింగ్ అనే అంశంపై జరిగే ఈ కార్యాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం. అరుణ, ఆచార్య బి. విద్యావర్ధిని, డాక్టర్ డి. శ్రీనివాస్, డాక్టర్ వి. జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవం ఎదుర్కోలు సంబరం



భీంగల్ : అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)
భీంగల్ మండలం లింబాద్రి గుట్ట పై గురువారం శ్రీ లక్ష్మీ నృసింహుల ఎదుర్కోలు కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. అక్టోబర్ 27 నుండి లింబాద్రి గుట్టపై శ్రీ లక్ష్మీ నృసింహుని బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాలల్లో భాగంగా గురువారం ఎదుర్కోలు కార్యక్రమం అర్చకులు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నృసింహుని కళ్యాణ మహోత్సవ విధిలో ఘట్టం అయిన ఎదుర్కోలు కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. స్వర్ణలంకార భూషితులైన ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యాలు వెంట రాగ గర్భాలయం నుండి కళ్యాణ మండపానికి పుష్ప మాలికలచే అలంకరించ బడిన పల్లకిలో తీసుకొచ్చారు. శ్రీ నృసింహుని గుర్రపు సేవపై అలంకరించి కళ్యాణమండపం మొదలు కొని పుష్కరిణి పుర వీధులలో ప్రదక్షిణ చేయుచు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద స్వామి వారిని ఉంచారు. శ్రీ లక్ష్మీ అమ్మవారిని పల్లకిలో స్వామి చెంతకు ఎదురుగా తీసుకొని వచ్చి స్వామి కి ప్రదక్షిణ మోనరించారు. బుక, గులాలు చల్లి శ్రీ లక్ష్మీ, నృసింహులను ఇద్దరిని సరి సమానంగా కళ్యాణ మండపం ద్వారం వరకు ఎదుర్కోలు నిర్వహించడం జరిగింది. ఎదుర్కోలు సందర్భంగా అర్చకులు, వారి కుటుంబ సభ్యులు బుక, గులాలు చల్లుకున్నారు. స్వామి పల్లకి ముందు నృత్యాలు చేశారు. గోవింద నీ నామ మెంతో రుచిరా అంటూ భక్తి పారవశ్యంలో మునిగి తేలరు. స్వామి ఎదుర్కోలు కార్యక్రమం లో పట్టణం తో పాటు వివిధ గ్రామాలలో నుండి భక్తులు వచ్చి పాల్గొన్నారు.

## పాఠశాలకు బల్లల వితరణ

నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలంలో
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలూరు నందు గత ఏడు సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తించి ఈ మధ్య పదోన్నతిపై కమ్మర్పల్లి కి వెళ్లిన జెస్సు సంజీవ్ కుమార్ చింతలూర్ పాఠశాలకు 15000 పదిహేను వేయిల రూపాయలు విలువ చేసే ఐదు బల్లలను (టేబుళ్ల)అందించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుణ్ణి పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు లచ్చన్న ఉపాధ్యాయులు గంట అశోక్ , రాజేందర్, గంగారాం, నర్సయ్య, బలిరాం, శ్రీనివాస్ ఘనంగా సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జెస్సు వినోద్ కొలిపాక్ ఉపాధ్యాయులు వార ప్రసాద్, వెంకట రమణ లు పాల్గొన్నారు

## ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

రెంజల్, అక్టోబర్ 30 ( ప్రజాజ్యోతి ) :
రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల పురాతన శివాలయం యొక్క ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామ పెద్దలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అబ్బాగోని లక్ష్మీ నరసయ్య గౌడ్ ప్రహరీ గోడ నిర్మాణానికి తన వంతుగా 51,000 రూపాయలు విరాళంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాటాపూర్ గ్రామంలో గల పురాతనమైనటువంటి శివాలయం యొక్క ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని ఈ ప్రహరీ గోడ నిర్మాణం తొందరగా పూర్తి కావడానికి గ్రామ ప్రజలు, యువకులు తమ వంతు సహాయ, సహకారాలు, అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏకార్ పాషా, బిజెపి సీనియర్ నాయకులు సంతోష్, గోపికృష్ణ, అర్జున్,నరేష్,మన్మథ స్వామి, దశరథ్, మధు,రఘు,గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ లక్ష్మీ నరసింహుడి కల్యాణం

భీమ్ గల్ అక్టోబర్ 30 ప్రజాజ్యోతి
తెలంగాణ రాష్ట్రంలో విరాజిల్లుతున్న నర్సింహుని క్షేత్రాల్లో ఒకటైన క్షేత్రం ."దక్షిణ బద్రినాథ్" గా పిలువబడే లింబాద్రి గుట్ట పై కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణం నేడు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఇట్టి లాళ్యాణాన్నీ తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిగా భక్తులు తరలిరానున్నారు.కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్త నంబి లింబాద్రి కుటుంబ సభ్యులు ఆలయానికి రంగు రంగుల పూలతో,విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తుల కోసం అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నారు



## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన తహసిల్దార్ రవీందర్ రావు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 30 (ప్రజాజ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలో బుధవారం రాత్రి నుండి గురువారం తెల్లవారుజాము వరకు, కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. సిరికొండ, న్యావనంది, పెద్ద వాల్గోట్, చిన్న వాల్గోట్, కొండూర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సిరికొండ తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు అధైర్య పడొద్దు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఆరబెట్టిన తర్వాత తీసుకుంటుందని అన్నారు. వాతావరణ శాఖ చెప్పిన ప్రకారం వర్షాలు ఉన్నందున, రైతులందరూ ధాన్యంపై ప్లాస్టిక్ కవర్లు కప్పి రక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. వరి పంట కోసేవారు వర్షాల కారణంగా వాయిదా వేసుకోవాలని రైతులకు సూచించారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో బస్తాలలో ధాన్యం నింపిన 40 కిలోల బస్తాలు సుమారు 2222 తడిసినవని తాసిల్దార్ తెలిపారు. సొసైటీ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నింపిన 40 కిలోల బస్తాలు సుమారు 3000 బస్తాలు తడిసినవని మండల వ్యవసాయ అధికారి నర్సయ్య తెలిపారు. తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు వెంట ఐకెపి సువర్ణ మేడం రైతులు తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోం : కలెక్టర్ వినయ్ కృష్ణరెడ్డి

ఎడపల్లి అక్టోబర్ 30(ప్రజాజ్యోతి)
ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్ మిల్లులకు కాకుండా వేరే మిల్లుకు తరలించడాన్ని కలెక్టర్ తప్పు పట్టారు. ట్రక్ షీట్లు సకాలంలో తెప్పించుకుని, వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని అన్నారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశాలలో విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో వారి ఖాతాలలో బిల్లుల చెల్లింపులు జరిగేలా కృషి చేయాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం మండలంలోని జానకంపేట్, మంగళ్ పహాడ్ గ్రామాలలో తుఫాను ప్రభావంతో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. మాయిశ్చర్ మీటర్ ద్వారా కలెక్టర్ స్వయంగా తేమ శాతం పరిశీలించారు. 17శాతానికి లోబడి తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం జరిపించి, మిల్లులకు తరలించాలని సూచించారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్ఫాలిన్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యాన్ని ఎత్తైన ఖాళీ ప్రదేశాలలో ఆరబెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, నిర్వహణ తీరును నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన బిల్లు మొత్తాలతో పాటు, బోనస్ ను కూడా ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలలో జమ చేస్తున్నామని తెలిపారు.



## సేవా భావాన్ని పెంచేందుకే క్లబ్ ఏర్పాటు

భీమ్ గల్ అక్టోబర్ 30 ప్రజాజ్యోతి
ప్రజల్లో సేవా భావాన్ని పెంచేందుకే లయన్స్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని నిజామాబాద్ జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ ఎ. అమర్ నాథ్ రావ్ పేర్కొన్నారు.గురువారం భీమ్ గల్ పట్టణంలో నూతన ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామనిఅన్నారు . భీమ్ గల్ నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షుడి గా పడాల పురేంధర్,సెక్రెటరీ గా గజ్జెల చైతన్య ,ట్రెజరర్ గా ఎడ్ల శేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా భీమ్ గల్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు పురేంధర్ మాట్లాడుతూ సభ్యులందరు ఒకే కుటుంబంలా కలిసిఉండి క్లబ్ గానే కాకుండా సమాజ సేవకోసం పాటుపడాలని ఆయన సూచించారు. అందరి సభ్యుల సహాయ సహాకారాలతో ముందు ముందు క్లబ్ ఆధ్వర్యంలో సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా భీమ్ గల్ క్లబ్ ఏర్పాటుకు కృషి చేసిన జిల్లా రీజినల్ చైర్మన్ రాజన్న, జోనల్ చైర్మన్,పృథ్వీరాజ్, ఎక్స్ టెన్షన్, చైర్మన్, సుధీర్ బాబు, సూర్యనారాయణ, లకు భీమ్ గల్ లయన్స్ క్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమ్ గల్ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు హన్మండ్లు, పీఆర్వో పురస్థు లింబాద్రి, రమావత్ శ్రీకాంత్, భూక్య లింబాద్రి, బర్ల సాగర్, ర్యాడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## భీడీకార్మికులను దోపిడీ చేస్తున్నా దేశాయ్ బ్రదర్స్ ఛర్యలు తీసుకోవాలి

### రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాల డిమాండ్

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 30 (ప్రజాజ్యోతి)
భీడీకార్మికులను దోపిడీ చేస్తున్నా దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యంపై ఛర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాల డిమాండ్ గురువారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి బీడీకార్మికులను ఆర్థికంగా దోపిడీని దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం చేస్తుంది అని, వారిపై చర్యలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం. ఎల్.)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు వి. ప్రభాకర్, మాజీ జడ్పి చైర్మన్ విట్టల్ రావు లు మాట్లాడుతు: కార్మికుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దేశాయి బ్రదర్స్ బీడీ యాజమాన్యం విచ్చలవిడి ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని, వారిపై చట్టరిత చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. చట్ట వ్యతిరేకంగా కనీస వేతనాలను అమలు చేస్తున్నట్లు అగ్రిమెంట్ చేసుకుని దొంగ చాటుగా 10రూ. ల చొప్పున కట్ చేస్తు లక్షల మంది బీడీ కార్మికులనుదోచుకుంటున్నారన్నారు. దేశాయి బ్రదర్స్ కంపెనీలో సుమారుగా 70 వేలకు పైగా పనిచేస్తున్నారని, గ్రామీణ ప్రాంతంకి చెందిన మహిళా కార్మికులే ప్రధానంగా పనిచేస్తున్నారని, వీరి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దేశాయి కంపెనీ బీడీ యజమానియం నిలువు దోపిడి చేస్తున్నారన్నారు. సుమారుగా ఏడు నుండి పది లక్షల వరకు సంవత్సరానికి 200 కోట్ల పైన బీడీ కార్మిక నుండి డబ్బులుదండుకుంటున్నారన్న. బీడీ కార్మికుల నుంచి అదనంగా 10 కట్ చేసుకుని వేతనాలు చెల్లించడం చెట్ట ఉల్లంఘున తప్ప మరొకటి కాదన్నారు. చట్టాన్ని ఉల్లంఘించడం అంటే ఆర్థిక నేరానికి పాల్పడం తప్ప మరొకటి కాదన్నారు. డబ్బుల దోపిడీతో బీడీ కార్మికులకు జీరో మాల్, నాసిరకం తినుబండారాలను అంటగడుతూ విక్రయిస్తున్నారన్నారు. ఇలా చేస్తున్నా లేబర్ అధికారులు చోద్యం చూస్తున్నారు అన్నారు. వేయి బీడీలకు సరిపోయే ఆకు తంబాకు దారం ఇవ్వకుండా నాసిరకం ఆకు తంబకు ఇస్తూ మరో రకమైన దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. దేశాయి బ్రదర్స్ తమ దోపిడిని ఆపే వరకు అంచెలంచలుగా తమ పోరాటని ఉద్ధృతం చేస్తామని వారు ప్రకటించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం. ఎల్.) మాస్ లైన్ రాష్ట్ర నాయకులుపి. రామకృష్ణ, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్, సిపిఎం రమేష్ బాబు, బీడీ కామ్ సీనియర్ నాయకులు ఏ ఎస్ పోశెట్టిలు మాట్లాడగా జిల్లా, మండల నాయకులు ఎం ముత్తేన్న, సత్తేవ్వ, ఎం. అనిస్, బి. బాబన్న, ఎం సాయిరెడ్డి, ఎన్. నిఖిల్ పాల్గొన్నారు.




## కస్తూర్బా పాఠశాల విద్యార్థుల అవస్థలు

ఇందల్వాయి, అక్టోబర్ 30,( ప్రజా జ్యోతి న్యూస్ )
మండల కేంద్రంలోని ఇందల్వాయి పరిధిలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో అరకోర వసతుల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంచినీటి సదుపాయం లేక విద్యార్థులు స్నానాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాలలోని వర్గాల పిల్లల్లో ప్రాథమిక ఉన్నత విద్యా స్థాయిలో బాలికల నమోదు తక్కువగా ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని బాలికల విద్యను ప్రోత్సహించాలనే లక్ష్యంతో హాస్టల్ వసతి కల్పిస్తూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబివి )ని ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో నిర్వాహణ మాత్రం అస్తవ్యస్తంగా తయారైంది. కస్తూర్బా విద్యాలయాలు కష్టాలకు నిలయాలుగా మారాయి. వారం రోజుల నుండి మంచినీరు సదుపాయం లేక విద్యార్థులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కస్తూర్బా పాఠశాలలో మూడు బోర్లు ఉన్నప్పటికీ అందులో నీటి సదుపాయం లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. సరిపడా మౌలిక వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. మంచినీటి కోసం పాఠశాలలో ఉన్న బోరు ద్వారా వచ్చే ఫ్లోరైడ్ నీటిని తాగాల్సి వస్తుందని వారు అన్నారు. మంచినీటి వసతులు లేక వారం రోజుల నుండి స్నానాలు లేవని విద్యార్థులు పేర్కొన్నారు. వారం రోజుల నుండి మంచినీటి సదుపాయం లేక స్నానాలు చేయలేని దుస్థితి నెలకొంది. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని విద్యార్థినులు పాఠశాలలో ఉన్న తమ మనసంతా విద్యార్థుల పైనే ఉందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రభుత్వ ఆశయాలకు అమలుకు నోచుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అడవికి అనుకొని ఉన్న కస్తూర్బా పాఠశాల నందు రాత్రి వేళల్లో ఏం జరుగుతుందోననే భయంతోనే కంటిమీద కొనుకు లేకుండా విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పాఠశాల ఆవరణ చుట్టూ మెరుగైన వీధిలైట్లు లేకనే అడవిలో నుండి పాఠశాల ఆవరణ లోకి పందులు వస్తున్నట్లు కేజీ బివి పాఠశాల ప్రిన్సిపల్ వర్ష పేర్కొన్నారు. పాఠశాలకు రక్షణ లేకుండా ఉండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కేజీవీబీలో నీటి సమస్యతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమేనని పాఠశాల ప్రిన్సిపల్ వర్ష పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి ని కొంత మేర అందిస్తున్నామని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని వారు తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిపైనే కేజీబీవీ ఆధారపడిందని వారు తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలన్నా సరైన రోడ్డు మార్గం లేదని వారు పేర్కొన్నారు. వర్షాకాలంలో పాఠశాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. రోడ్డు మార్గం లేక వర్షాకాలంలో కిలోమీటర్ మేర పాఠశాలకు విద్యార్థులు నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు దృష్టి సారించి రోడ్డు వేయించినట్లయితే ఇబ్బందులు తప్పుతాయని వారు అన్నారు.

# అసంపూర్తిగా గిరిజన గురుకుల భవనం

**-2016లో మంజూరైనా.. ఇంకా సాగదిత**

**-ప్రభుత్వంపై ఏటా 75 అదనపు భారం**

**-18 నెలల్లో చేయాల్సిన భవనాల నిర్మాణం..ఏళ్ల తరబడి పెండింగ్**

**-అద్దె భవనాల్లో సౌకర్యాల్లేక ఇబ్బందులు..**



నాగిరెడ్డిపేట్,అక్టోబర్30(ప్రజాజ్యోతి): అద్దె భవనం నుంచి మోక్షం లభిస్తుందని, ఇక సమస్యలు తీరుతాయని భావించిన ఆ విద్యార్థినులకు నిరాశే మిగలనుంది . ఏడాదిగా ఎక్కడి పనులు అక్కడే అన్నట్లు మారాయి. నాగిరెడ్డిపేట్ మండలం గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల పరిస్థితి. అద్దె భవనంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం ఈ పాఠశాలలో ప్రస్తుతం 484 మంది విద్యార్థులు ఉన్నారు .అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాల కు ప్రతి నెల సుమారు 4 లక్షల వరకు అద్దె రూపంలో ప్రభుత్వం చెల్లిస్తుంది.దీంతో ప్రభుత్వం పై పెను భారం పడుతుంది.అయిన అక్కడే కొనసాగడం విస్మయానికి గురిచేస్తుంది.

## పదేళ్లుగా అద్దెకు..

నాగిరెడ్డిపేట మండలానికి 2016 సంవత్సరం లో గిరిజన గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు.ఈ పాఠశాల ను అద్దె భవనంలోనే ప్రారంభించారు. రెండు సంవత్సరాలుగా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు అద్దె భవనంలో నిర్వహించారు.విద్యార్థుల సంఖ్య పెరగడంతో సరైన సదుపాయాలు లేవన్న సాకుతో మండలంలోని మాల్తుమ్మెద గ్రామానికి మార్చి గ్రామ సమీపంలో గల రేకుల షెడ్ లో నిర్వహించారు.ఒక సంవత్సరం పాటున ఈ పాఠశాల ను నిర్వహించారు. అనంతరం 2019 కామారెడ్డి జిల్లా సరంపల్లి లో అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ పాఠశాలతో పాటు జూనియర్ కళాశాల వరకు అప్‌గ్రేడ్ అయి అక్కడ తరగతులు నిర్వహిస్తున్నారు. అద్దె భవనంలో సమస్యలు ఏటేటా పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. కొత్తగా వచ్చే విద్యాసంవత్సరానికి సైతం పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు.

## ముందుకు సాగని పాఠశాల భవన నిర్మాణ పనులు

అధికారుల నిర్లక్ష్యంతో గిరిజన గురుకుల భవన నిర్మాణం ముందుకు సాగడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.18 నెలల్లో పూర్తి కావాల్సిన పనులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉండడంతో అధికారుల పర్యవేక్షణ కొరవడిందని నిధులు ఉన్నా సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఏటా 7 శాతం ఎస్ఎస్ఆర్ ధర పెంపుతో ఖజానాపై అదనపు భారం పడుతోంది. అధికారులు,కాంట్రాక్టర్ల కుమ్మక్కై నిబంధనలకు నీళ్లొదిలారన్న ఆరోపణలు ఉన్నాయి?. మరోవైపు అద్దె భవనాల్లో సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలకు పక్కా భవనాలు నిర్మిస్తున్నారు. నూతన భవన నిర్మాణానికి 3.65 కోట్ల రూపాయలు మంజూరు కావడంతో పనులు ప్రారంభించారు. సుమారు 1.40 కోట్ల రూపాయల పనులు జరిగాయి.కానీ ఇంకనూ బిల్లులు మంజూరు కాలేదని అందుకే పనులు అనుకున్న స్థాయిలో జరగడం లేదని సమాచారం. సంబంధిత కాంట్రాక్టర్ కూడ బిల్లులు రాకపోవడం వల్లే పనులు ఆపివేసినట్టు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించి భవన నిర్మాణం పనులు చురుకుగా సాగే విదంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.మండలానికి మంజూరైన గురుకుల పాఠశాలపై ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని విద్యార్థులు,తల్లితండ్రులు కోరుతున్నారు.



# పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

## పోలీసు కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన

నాగిరెడ్డిపేట్,అక్టోబర్30(ప్రజాజ్యోతి): పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా గురువారం నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై భార్గవ్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంపై ఎస్సై భార్గవ్ గౌడ్ వివరించారు.ఈ సందర్భంగా పోలీసులు ఉపయోగిస్తున్న టెఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని రిసెప్షనిస్ట్, బ్లూ కోల్ట్, పేట్రో కార్, సెక్షన్ ఇన్‌చార్జీలు, రైటర్, సిసిటీఎన్ఎస్ విభాగం, స్టేషన్ హౌస్ ఆఫీసర్, తదితర అంశాలపై గురించి, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలంతా మమేకమై ఏక్తా దివాస్ జరుపుకోవాలి

**-ఎస్సై భార్గవ్ గౌడ్**

నాగిరెడ్డిపేట్,అక్టోబర్30(ప్రజాజ్యోతి): సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ప్రజలంతా మమేకమై ఏక్తా దివాస్ జరుపుకోవాలని నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. సందర్బంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్బంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యూనిటీ రన్ ను నిర్వహిస్తున్నామని,ఈ రన్ లో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం నుంచి మాల్తుమ్మెద గేట్ వరకు నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని కుల,మత, పార్టీ లకు అతీతంగా ఏకతకు చేసిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారిని స్మరించుకుంటూ ఈ యూనిటీ రన్‌లో పాల్గొనాలని మండల ప్రజలకు ఎస్సై సూచించారు.